W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

16-3-2026

వరంగల్





## టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతల స్వీకరణ

### పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

హైదరాబాదు గాంధీ భవన్ లోని ప్రకాశం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య ఎర్రబెల్లి స్వర్ణకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ సీనియర్ నేతలు, ముఖ్య నాయకులు ఆమె కు అభినందనలు తెలిపారు.




## ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌస్ బూజుర్గు గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఎమ్మెల్యే రేవూరి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేసి,కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## రబి సీజన్ ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

రాబోయే రబి సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివా రం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు.




# సామాన్యుడికి షాక్

## ధరల దాడి

- పెరుగుతున్న ధరలతో సామాన్యుడి తిప్పలు
- ఆకాశానంటుతున్న నిత్యావసరాల ధరలు
- గ్యాస్ కొరత అపోహలతో టిఫిన్ సెంటర్లలో ధరల పెంపు
- నగరంలో జోరుగా గ్యాస్ బ్లాక్ దందా

వచ్చేది గోరంత ఖర్చేమో కొండంత ఇలా ఉంది సామాన్యుడి పరిస్థితి. ఇటీవలి కాలంలో ఏది కొందామన్నా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రోజురోజుకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పాలు, పెరుగు ఇలా చెప్పుకుంటూ పోతే రోజువారి ఆహారం సామాన్యుడికి అందనంత ఎత్తులో ధరలు చాప కింద నీరులా పెరుగుతూనే ఉన్నాయి. రోజువారిలో వంద రూపాయలతో కూరగా యలు కొందామంటే రెండు రోజులకు సరిపడా కూరగాయలు మాత్రమే వస్తున్నాయి. ప్రస్తుతం రోజురోజుకు పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు ప్రశ్నార్థకంగా మారిపోతున్నాయి.

**మహా వరంగల్ బ్యూరో**



# పేదల పాలిట వరం సీఎం సహాయనిధి

**బాధిత కుటుంబానికి రూ.2 50000 ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే**



**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసం నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో పర్వతగిరి మండల కల్లెడ గ్రామానికి చెందిన చెన్నూరి సోమయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.250,000 (రెండు లక్షల 50 వేల రూపాయలు) విలువైన ఎల్ఓసి కాపీని ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎల్ఓసి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం బాధితుడు చెన్నూరి సోమయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలు

- పేదల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**మహా వరంగల్ బ్యూరో:** పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌస్ బూజూర్గు గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఎమ్మెల్యే రేవూరి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేసి,కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

**రాయితీ పై యంత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్**




**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతు వేదిక యందు గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని రైతు లబ్ధిదారులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని అన్నారు.రైతుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమైన యంత్రాలు, సాంకేతిక సహాయం అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ యంత్రాల వినియోగం ద్వారా రైతులకు శ్రమ తగ్గి, ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న



మార్పులకు అనుగుణంగా రైతులు యాంత్రికరణ పద్ధతులు పాటించాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, రైతుల ఆదాయం పెరగడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు.



## జనరల్ సెక్రటరీగా డాక్టర్ జార్జ్ రెడ్డి ఎన్నిక

### రిటర్నింగ్ అధికారి డాక్టర్ బందెల మోహన్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ఆలుమ్నీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఎన్నారై భవనంలో జనరల్ సెక్రటరీ పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఎన్నికలు ప్రారంభం కాగా జనరల్ సెక్రటరీ పోస్ట్ కు డాక్టర్ జార్జ్ రెడ్డి, డాక్టర్ రవికుమార్ వీరిద్దరూ పోటీ పడగా ఈ ఎన్నికలో మొత్తం పోలైన ఓట్లు 137 గాను డాక్టర్ జార్జ్ రెడ్డి కి 131 ఓట్ల మెజార్టీ రాగా డాక్టర్ రవికుమార్ కు కేవలం ఆరు (6) ఓట్లు పోలయ్యాయని పై తెలిపిన పోస్టుకు డాక్టర్ జార్జ్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాడని ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ బందెల మోహన్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి కాళీ ప్రసాద్ రావు, ప్రెసిడెంట్, డాక్టర్ కస్తూరి శ్రీధర్ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ సంధ్య రాణి తో పాటు ప్రముఖ డాక్టర్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇల్లు

### ఇల్లు ను సందర్శించిన అధికారులు

**హన్మకొండ మహా ;** గ్రేటర్ వరంగల్ హసన్ పర్తి 66 డివిజన్ మసీదు దగ్గర ఎలుక రాజు వెంకటేశ్వర్లు వారి ఇంట్లో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. దీనిని గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా వెంటనే వచ్చి మంటలు అదుపు చేసే లోపు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఉదయం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకు వెళ్లగా అధికారులు వెంటనే స్పందించి ఇల్లును సందర్శించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఇందిరమ్మ ఇళ్లు తప్పకుండా మంజూరు చేయిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 66 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆర్ ఐ పజిల్ జిపిఓ మనమ్మ వీసం సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# రబి సీజన్ ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** రాబోయే రబి సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రబి 2025--26 ధాన్యం సేకరణ, 2024--25 సీఎంఆర్ డెలివరీ, ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాల సమర్పణ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. జిల్లాలో 2025--26 రబి సీజన్ లో సుమారు 2 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు అయ్యే అవకాశముందని అంచనా ఉన్న నేపథ్యంలో, రైతులకు ఇబ్బందులు కలగకుండా సుమారు 240 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, అలాగే 2024--25 రబి సీఎంఆర్ ను 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఖరీఫ్ 2025-26 సీఎం ఆర్ డెలివరీ వేగవంతం చేయాలన్నారు. గోదాముల్లో ధాన్యం నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని, రాబోయే ఏప్రిల్ రెండవ వారంలో రబి ధాన్యం కొనుగోలు ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నందున మార్కెటింగ్ శాఖ ద్వారా అవసరమైన టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు తదితర సామగ్రిని ముందుగానే సమకూర్చుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం ఎలాంటి దుర్వినియోగం జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా కోఆపరేటివ్ అధికారి నీరజ, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు సకాలంలో చెల్లించండి నగరాభివృద్ధికి తోడ్పడండి



**మహా వరంగల్ బ్యూరో:** గేటర్ వరంగల్ నగర ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలను కోరారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల సేకరణ కార్యక్రమాన్ని అధికారులు కొనసాగిస్తున్నారని, ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని 54 వ డివిజన్‌లో ప్రత్యేక పన్నుల సేకరణ డ్రైవ్ లో భాగం గా రూ.96,056 పన్ను మొత్తాన్ని అధికారులు సిబ్బంది వసూలు చేశారని, ఈ ఆర్థిక సం.లోగా సూచించిన లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని గడువు ముగింపు లోగా ఆస్తి, నల్లా పన్నులు చెల్లించి సహకరించాలని కలెక్టర్/ కమిషనర్ కోరారు. పన్నుల సేకరణ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, సి హెచ్ ఓ రమేష్, డి ఈ సతీష్, రెవెన్యూ ఆఫీసర్ సంతోష్, ఆర్ ఐ నరేష్ వార్డ్ ఆఫీసర్ జెస్సీ, బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, రాయ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతల స్వీకరణ

## కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాదు గాంధీ భవన్ లోని ప్రకాశం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య ఎర్రబెల్లి స్వర్ణ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ సీనియర్ నేతలు, ముఖ్య నాయకులు ఆమె కు అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. మహిళలు రాజకీయాలు, సామాజిక రంగాల్లో మరింత చురుకుగా పాల్గొనేలా మహిళా కాంగ్రెస్ కీలక వేదికగా నిలుస్తోందన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతూ మహిళల సమస్యల పరిష్కారానికి బలమైన స్వరం అవుతారని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలను సంఘటితం చేసి పార్టీని మరింత బలపర్చడంలో మహిళా కాంగ్రెస్ ముందుండాలని సూచించారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు సునీతా రావ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## దశలవారీగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**హన్మకొండ మహా:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎలాంటి వెనకడుగు ఉండబోదదని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా ప్రారంభించి వాటిని పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, అదే దిశగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కూడా సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆదివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 58వ డివిజన్‌లోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు మురికి కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించారు. 9వ డివిజన్‌లోని కాకతీయ లైన్ ప్రాంతంలో రూ. 1.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు తో పాటు సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 10వ డివిజన్‌లో అలంకార్ జంక్షన్ ఆవరణలో రూ. 29.50 లక్షలతో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 2 కోట్లకు పైగా నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను తాము రెండు సంవత్సరాల్లోనే వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాటికి తక్షణ పరిష్కారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి రెండూ సమానంగా అందుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తమ లక్ష్యమని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే స్థానిక ప్రజల సహకారం కూడా అవసరమని, ప్రజలు సహకరిస్తే మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎమ్మెల్యేకు స్థానికులు సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు, కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- ఘనంగా హమాలీ మహా గర్జన కార్యక్రమం
- భారీ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ










**హన్మకొండ మహా:** హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో తెలంగాణ హమాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హమాలీ మహా గర్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి ముందు హమాలీలు అంబేద్కర్ జంక్షన్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి హయగ్రీవాచారి మైదానం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుడు తన కష్టంతో సంపాదించే ఏకైక వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజం అభివృద్ధి చెందడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. హమాలీల సమస్యలను తప్పకుండా అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్నారని, ప్రజా ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు. హమాలీల సంక్షేమం కోసం తన వంతు సహాయంగా సీడీఎఫ్ నిధుల ద్వారా రూ.20 లక్షలు విడుదల చేస్తానని ప్రకటించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ హనుమకొండ కేంద్రంలో హమాలీ ల కోసం భూమి కేటాయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. హమాలీలు రక్తాన్ని చెమటగా మార్చి కష్టాన్ని ఇష్టంగా చేసుకుని జీవనం సాగిస్తున్నారని, ఇంత పెద్ద స్థాయిలో ఒక వేదికపై చేరి తమ సమస్యలను చెప్పడం ఎంతో సంతోషకరమని అన్నారు. హమాలీలకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కొద్దిపాటి ఆలస్యం జరిగినప్పటికీ తప్పకుండా ఆ హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాల్లో హమాలీ సంఘాలకు భూమి కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క తెలిపారు. గ్రామాల్లో పనిచేసే హమాలీ లకు కూర్చునేందుకు కూడా స్థలం లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి హమాలీల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా పని చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రచయిత మిట్టపల్లి సురేందర్,గాయకులు చుక్క రామ్ నర్సయ్య,హమాలీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం,ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి,కార్మికులు, ప్రజా ప్రతినిధుల తో పాటు పెద్ద సంఖ్యలో హమాలీలు పాల్గొన్నారు.

06
FOLLOW: @ANNTELUGU
16-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

## శాంతి, సేవా భావానికి ప్రతీక
# రంజాన్ పండుగ

**ముస్లింలకు రంజాన్ తోఫాలను అందజేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు సుమారు 1500 మంది ముస్లిం సోదర సోదరీమణులకు చీరలు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్ , స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రాంతీయ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సామాన్యుడికి షాక్

## గ్యాస్ కొరత అపోహలతో టిఫిన్ సెంటర్లలో ధరల పెంపు

### నగరంలో జోరుగా గ్యాస్ బ్లాక్ దందా

**మహా వరంగల్ బ్యూరో:** వచ్చేది గోరంత ఖర్చేమో కొండంత ఇలా ఉంది సామాన్యుడి పరిస్థితి. ఇటీవలి కాలంలో ఏది కొందామన్నా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రోజురోజుకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పాలు, పెరుగు ఇలా చెప్పుకుంటూ పోతే రోజువారి ఆహారం సామాన్యుడికి అందనంత ఎత్తులో ధరలు చాప కింద నీరులా పెరుగుతూనే ఉన్నాయి. రోజువారిలో వంద రూపాయలతో కూరగాయలు కొందామంటే రెండు రోజులకు సరిపడా కూరగాయలు మాత్రమే వస్తున్నాయి. ప్రస్తుతం రోజురోజుకు పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు ప్రశ్నార్థకంగా మారిపోతున్నాయి. పెరిగిన ధరల దృష్ట్యా నగరంలో పలు టిఫిన్ సెంటర్లలో ఇటీవల టిఫిన్ ధరలను అనూహ్యంగా పెంచడం సామాన్య ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తోంది. ఇంతకుముందు రూ. 30కు అందిస్తున్న టిఫిన్ ప్లేటు ను ప్రస్తుతం రూ. 40కు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఒక్కసారిగా రూ. 10 పెంపు చేయడం వల్ల రోజువారీగా టిఫిన్ పై ఆధారపడే కార్మికులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, చిన్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలు పెరగడం, సరఫరాలో కొరత ఏర్పడడం వల్ల ఖర్చులు అధికమయ్యాయని చెబుతున్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారస్తులు నగరంలో గ్యాస్ సిలిండర్ బ్లాక్ దందా సాగిస్తున్నారు. ఇంటి గ్యాస్ (డొమెస్టిక్) సిలిండర్ పై సుమారు 1500 నుంచి 1800 వరకు క్రయ విక్రయాలు జరుగుతున్నట్టు టిఫిన్ సెంటర్ల వ్యాపారులు చెబుతున్నారు. ఇక కమర్షియల్ సిలిండర్లు సరైన సరఫరా లేక బ్లాక్లో కొనలేక వ్యాపారస్తులు హోటల్స్ ను మూసివేసే పరిస్థితి నెలకొందని వారు చెబుతున్నారు. ఇటీవల మారిన అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా యురాన్--ఇజ్రాయిల్ యుద్ధాల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని వారు వివరిస్తున్నారు. దీంతో వంట గ్యాస్ సిలిండర్ల లభ్యత తగ్గి, బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని కూడా కొందరు నిర్వాహకులు పేర్కొంటున్నారు. అయితే వినియోగదారుల అభిప్రాయం మాత్రం భిన్నంగా ఉంది. గ్యాస్ కొరతను కారణంగా చూపుతూ అధిక లాభాల కోసం ధరలు పెంచుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల టిఫిన్ నాణ్యతలో మార్పులు లేకపోయినా ధరలు పెరగడం అన్యాయమని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో టిఫిన్ సెంటర్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రజలకు ప్రత్యామ్నాయాలు కూడా లేవని చెబుతున్నారు.



ఇంకా కొందరు టిఫిన్ సెంటర్లు ధరల జాబితాను బహిరంగంగా ప్రదర్శించకుండా వినియోగదారుల నుంచి ఎక్కువ మొత్తాలు వసూలు చేస్తున్నారని సమాచారం. ధరల పెంపుపై ఎటువంటి అధికారిక నోటీసులు లేకపోవడం కూడా ప్రజల్లో సందేహాలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వ్యాపారులు మాత్రం పెరిగిన ముడి సరుకు ధరలు, వంట నూనె, పప్పులు, కూరగాయలు, గ్యాస్ వంటి అవసరమైన వస్తువుల ఖర్చులు పెరగడంతో తాము కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని చెబుతున్నారు. ధరలు పెంచకపోతే వ్యాపారం నష్టాల్లోకి వెళ్లే పరిస్థితి ఉందని వారు అంటున్నారు. ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకుని ధరలను నియంత్రించేందుకు అధికారులు ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. ధరల నియంత్రణ లేకపోతే రోజువారీ జీవన వ్యయాలు మరింత పెరిగి సామాన్య ప్రజల పై ఆర్థిక భారం అధికమయ్యే అవకాశముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.